గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సంజయ్ కుమార్సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు.80/2015

**ఉత్తర్వు:**

ప్రాజ్ఞులైన మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి, వరంగల్, ఓ.ఎస్.నెం.182/2000లో తేది.12-11-2014న జారీ చేసిన ఉత్తర్వు నుండి ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషన్ వెలువడినది.

కక్షిదారులు దాఖలు చేసిన మెమోల పరిశీలన, మరియు తాత్పలితముగా క్రింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వు, కోర్టులో ఇది ఒక మహోన్నత వ్యాజ్యమని ప్రతిబింబిస్తుంది. మరియు కక్షిదారులు విరుద్ధమైన ప్రయోజనముల కొరకు ఉన్నారు.దావాలో పరీక్షించబడిన పి.డబ్ల్యు-1, ఎవరైతో ఉన్నారో, ఆయన, పిటిషనరు- ప్రతివాది నెం.7కి వ్యతిరేకంగా రద్దు చేయబడిన డిక్రీకి ముందు, అతని ఆచూకీ తెలియదని మరియు ఇంతకు ముందు గానే సమర్పించబడిన పి.డబ్ల్యు-2 యొక్క సాక్ష్యమును వాది పక్షపు సాక్ష్యముగా పరిగణించవలెననియు పేర్కొనుచూ ప్రతివాది-వాది 03-09-2014న మెమో దాఖలు చేసెను.ఈ మెమోకి ప్రతి స్పందనగా, అతను బ్రతికి ఉన్నందున, అతని నుండి అసలు వాస్తవములను రాబట్టుటకు తాను పి.డబ్ల్యు-1ను ప్రతి- పరీక్ష చేయదల్చినట్లు మరియు ప్రతి-పరీక్షను ఎదుర్కొనుటకు అందువలన ఆయనను కోర్టు సమక్షమున హాజరు కావాలని ఆదేశింపబడవలెనని పేర్కొనుచు పిటిషనరు-ప్రతివాది నెంబరు.7 కు మెమో ను దాఖలు చేసెను.

ఐనప్పటికీ, పి.డబ్ల్యు-1 యొక్క సాక్ష్యమును మానుకోవాలని, పిటిషనరు –ప్రతివాది నెంబరు 7- తరపున హాజరైన ప్రాజ్ఞులు న్యాయవాది కోర్టు సమక్షమున పేర్కొన్నట్లు రివిజనకు వచ్చిన ఉత్తర్వు యొక్క పరిశీలన వెల్లడించుచున్నది.ఆశ్చర్యము కల్గించునట్లుగా, రికార్డు యొక్క జాగ్రత్తతో కూడిన పరిశీలన మీదట, పి.డబ్ల్యు-1 యొక్క సాక్ష్యమును విడిచిపెట్టవల్సిన అవసరం లేదను అభిప్రాయంతో, క్రింది కోర్టు పేర్కొన్నది.

ఇంతకు ముందే విడిచి వెళ్లిన పి-డబ్ల్యు-1 యొక్క సాక్ష్యముపై, ఆధారపడుట లేదనియు, మరియు వాది పక్షమున పి.డబ్ల్యు-2 యొక్క సాక్ష్యము మాత్రమే సాక్ష్యముగా స్వీకరించవలెననియు ప్రతివాది-వాది

దాఖలు చేసిన మెమో స్పష్టం చేయుచున్నది.

ప్రతివాది–వాది పక్షమున కేవియట్ పై ఉన్న ప్రాజ్ఞులు న్యాయవాది శ్రీ.జి.వసంత రాయుడు యొక్క స్థానాన్ని ధృడపర్చుచున్నది.

పిటిషనర్–ప్రతివాది నెం. 7 అయితే క్రాస్ ఎగ్జామినేషన్ కోసం పిడబ్ల్యు 1 ఉత్పత్తి చేయమని పట్టుబట్టాలని కోరినట్లు తెలుస్తుంది, అయినప్పటికీ ప్రతివాది–వాది చెప్పిన సాక్షిని వదులుకోవాలనుకున్నాడు.పిటిషనరు. ప్రతివాది నెం.7 దాఖలు చేసిన మెమో నుండి ఇది స్పష్టమౌతున్నది.విచారణ సందర్భంలో, పిటిషనరు–ప్రతివాది నెంబరు.7 యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది, తనంతట తానే, పి.డబ్ల్యు–1 యొక్క సాక్ష్యమును తప్పించాలని పేర్కొనెను.ఆ విధంగా, ఈ అంశమునకు సంబంధించిన వరకు ఇరు కక్షిదారులు సమ్మతితో ఉన్నారు.

కానీ, క్రింది కోర్టు మొత్తం అంశాన్ని తప్పుగా అర్ధము చేసుకున్నట్లు కనుపించుచున్నది మరియు పిడబ్ల్యు–1 యొక్క సాక్ష్యమును తప్పించనవసరం లేదని అభిప్రాయ పడినది. క్రింది కోర్టు యొక్క ఈ పరిశీలన కోరదగినది కాదు.రివిజన్ లో ఉన్న ఆ ప్రకారమైన ఉత్తర్వు అందువలన రద్దు చేయబడినది.ప్రతివాది–వాది పక్షమున ఏకైక సాక్ష్యముగా భావించబడు పి.డబ్ల్యు–2 యొక్క ప్రతి–పరీక్షతో పిటిషనరు–ప్రతివాది నెంబరు.7 ముందుకు సాగవచ్చును దావా 2000 సంవత్సరమునదిగా క్రింది కోర్టు గుర్తించవలెను మరియు దానిని త్వరిత గతిన పరిష్కరించవలెను.

పై ఉత్తర్వుల షరతులలో సి.ఆర్.పి. పరిష్కరించబడినది.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ముగించబడతాయి. ఈ పరిస్థితులలో, ఖర్చులకు సంబంధించి ఎటువంటిఉత్తర్వు లేదు.

--------------------------

-------------------- **సంజయ్ కుమార్, న్యాయమూర్తి**

**24 ఫిబ్రవరి,2015**

**పిజిఎస్**